# నరేంద్ర మోదీ మౌనం వీడాలి



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 17 మార్చి, 2026 | పేజీలు :08


# పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని ఏఐటీయూసీ మార్కెట్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని సోమవారం రోజున ద్వారకాపేట రోడ్డు వ్యవసాయ మార్కెట్ రోడ్డు సమీపంలో పెంచిన గ్యాస్ ధర తగ్గించాలని రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ కు తొత్తుగా మారి యుద్ధం పేరుతో దేశ ప్రజలపై భారాలు వేస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. యుద్ధానికి రెండు రోజుల ముందు అమెరికా సూచన మేరకు ఇజ్రాయిల్ పర్యటించి నెతన్యాహుతో మాట్లాడిన మోడీ ఆ విషయాలను దేశ ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు. మోడీ ఇజ్రాయిల్ పర్యటించిన మరుసటి రోజే యుద్ధమేఘాలు కమ్ముకున్నాయని, యుద్ధం వస్తుందని విషయం ప్రపంచానికి తెలుస్తున్నప్పటికీ మోడీ తమకు ఏమీ తెలియనట్టు నటిస్తున్నారన్నారు. యుద్ధం వస్తున్న ఈ పరిస్థితులలో దేశ ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి గ్యాస్, డిజిల్, పెట్రోల్ కొరత లేకుండా చూడడంలో మోడీ విఫలమయ్యారన్నారు. ట్రంపు మాటలకు తలొగ్గి దేశ ప్రజల భవిష్యత్తును అమెరికా సామ్రాజ్యవాదం ముందు తాకట్టు పెట్టారన్నారు. మొదట నుంచి ఇరాన్, ఇండియాకు మిత్ర దేశంగా ఉండగా ఐక్యరాజ్యసమితిలో మోడీ తన స్వతంత్ర విదే
శాంగ




విధానాన్ని పాటించకుండా ట్రంపు కు భయపడి ఇరాన్ కూ వ్యతిరేకంగా ఓటు వేశారన్నారు. యుద్ధం ఇన్ని రోజులు నడవదని ఒకటి రెండు రోజుల్లో పల్లె ముగిసిపోతుందని భావించడం వల్లనే మోడీ నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. మరో 15 రోజులు యుద్ధం జరిగితే భారతదేశంలో పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు అల్లకల్లోలం అవుతాయన్నారు. ఇప్పటికైనా మోడీ మేలుకొని
కార్పొరేట్ కంపె

నీలు ఏజెన్సీలు బ్లాకు చేయకుండా గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకులు ఇల్లందుల సాంబయ్య, పి. అనంత రెడ్డి, బక్కెర కిషోర్, కావటి మల్లయ్య, రావిశెట్టి రాజు, బాణాల సోమయ్య, గురి రాజు, మానగాని శివ, గంధమాల యాకస్వామి, పూజ, మౌనిక, సరోజన, ఎల్లబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేట :** పెరిగిన గ్యాస్ ధరను తగ్గించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపేల్లి మున్నేశ్వర్, సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంత్ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట గ్రామంలో నెక్కొండ నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా, ఇజ్రాయిల్ కు తొత్తుగా మారి యుద్ధం పేరుతో దేశ ప్రజలపై భారం వేస్తున్నారని అన్నారు. యుద్ధానికి రెండు రోజుల ముందు అమెరికా సూచన మేరకు ఇజ్రాయిల్ పర్యటించి నెతన్యాహుతో మాట్లాడిన మోడీ ఆ విషయాలను దేశ ప్రజలకు బహిర్గతం చేయాలన్నారు. మోడీ ఇజ్రాయిల్ పర్యటించిన మరుసటి రోజే యుద్ధమేఘాలు కమ్ముకున్నాయని, యుద్ధం వస్తుందని విషయం ప్రపంచానికి తెలుస్తున్నప్పటికీ మోడీ తమకు ఏమీ తెలియనట్టు నటిస్తున్నారన్నారు. యుద్ధం వస్తున్న ఈ పరిస్థితులలో దేశ ప్రజల కనీ స అవసరాలు తీర్చడానికి గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా చూడడంలో మోడీ విఫలమయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపల్లి మునేశ్వర్, సిపిఐ మండల కార్యదర్శి పత్తి అనంత్ రెడ్డి, గుగులోతు నరసింహ, బొంత కొమురయ్య, అరిగెల రాజు, పిట్టల వీరస్వామి, సుంకరి సదయ్య, సాంబయ్య, ఐలయ్య, కొప్పుల రవి, పల్లకొండ మల్లయ్యలు తదితరులు పాల్గొన్నారు



# ప్రజావాణి వినతులను వేగవంతంగా పరిష్కరించాలి

### ప్రజావాణి కార్యక్రమంలో వినతులను స్వీకరించిన కలెక్టర్

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను వేగవంతంగా పరిష్కార చర్యలను చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు వినతి పత్రాలను అందించి తమ సమస్యలను వివరించారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను చెప్పగా కలెక్టర్ ఓపికగా విని వాటి పరిష్కారానికి చర్యలు సంబంధిత అధికారులను అప్పటికప్పుడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థిస్తూ ప్రజలు 170 వినతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో తప్పనిసరిగా సంబంధిత జిల్లా అధికారులు విధిగా పాల్గొనాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి తదుపరి పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డివో మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.




వివరాలు మెయిన్‌లో...

# తెలంగాణలో ఆసుపత్రి... బోర్డు మాత్రం ఆంధ్రప్రదేశ్‌ది

## గ్రామ భద్రతలో సిసి కెమెరాల పాత్ర కీలకం

**ప్రజాపక్షం/మరిపెడ:**గామ భద్రతలో సీసీ కెమరలు కీలక పాత్ర పోషిస్తాయనీ మరిపెడ ఎస్ఐ ఈ.వీరభద్రరావు అన్నారు.సోమవారం ఆయన మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలి వారిగుడెం గ్రామంలో జిల్లా ఎస్పి శభరీష్ పిలుపు మేరకు స్పందించి గ్రామ సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడి గ్రామ రక్షణకు,నేరల నియంత్రణకు ఏర్పాటు చేసిన 8 సీసీ కెమెరల ప్రారంభ కార్యక్రమానికీ ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ ను ఆయన అభినందిస్తు,ఆమెను ఆదర్శాంగా తీసుకోనీ ప్రతి గ్రామంలో నేరల,ప్రమాదల నియంత్రణకు,గ్రామ రక్షణకు,సిసికెమెరల ఎర్పటుకు సర్పంచ్‌లు ముందుకు రావలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు, కార్యదర్శి,గ్రామస్తులు పాల్గోన్నారు.

## దళిత కాలనీలో 25కె.వి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

**ప్రజాపక్షం/మరిపెడ:**మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ళాఉకల్ గ్రామంలో దళితకాలనీలో సోమవారం గ్రామ సర్పంచ్ తప్పెట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మరిపెడ విధ్యుత్ శాఖా ఎడి శ్రీనివాసరావు,ఏఏఈ రుబీనా లు నూతన 25 కెవి విద్యుత్ ట్రాన్సఫర్మర్ ఎర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను మాట్లడుతూ గ్రామంలోనీ విద్యుత్ సమస్యలు ఆ శాఖ అధికారుల సహకారంతో పరిష్కరించడం జరిగిందనీ,గ్రామ అభివృద్దికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎర్ర మల్లయ్య,చిత్తాలూరి మల్లయ్య,తిరుపతయ్య,రామన్న,ఇరుగు మల్లయ్య,గ్రామపంచాయితి సిబ్బంది,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన జర్మనీ దేశస్తులు

**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని సోమవారం జర్మనీ దేశానికీ చెందిన మిచెల్, లుడ్విగ్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వాళ్లు ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ ఆలయ విశిష్టత గురించి వారికి వివరించారు. అనంతర రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, బద్రు, పురావస్తు శాఖ దేవాదాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుచనున్నట్లు గ్రామ సర్పంచ్ మాచర్ల స్వరూప పుల్లయ్య అన్నారు. సోమవారం మండలంలోని గూడూరు గ్రామంలో మహిళా సమాఖ్య, అంగన్వాడి కేంద్రం భవనాలకు శంకుస్థాపనచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యే సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు, పంచాయితి కార్యదర్శి అంజయ్య, జీపీవో యాదేష్, ఉప సర్పంచ్ కళ్యాణ్, మహిళా సంఘాల ప్రతినిధులు, అంగన్వాడిటీచర్లు,కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి

### సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు



**ప్రజాపక్షం/తొర్రూరు :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ మాజీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్ రావు అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై పెరిగిన గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఐమండల సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తమ్మెర విశ్వేశ్వర్‌రావు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ తన ఆధిపత్యాన్ని చెలాయించడం కోసం ప్రభుత్వ అధినేతలను ఎత్తుకెళ్లి నిర్బంధించడం, ఇరాన్‌పై ఇజ్రాయిల్‌తో కలిసి ఏకపక్షంగా దాడులు నిర్వహించి ప్రపంచ సంక్షోభానికి కారణమవుతున్నా భారత ప్రధాని నరేంద్రమోడీ అమెరికాపై ఏమి మాట్లాడకుండా ఉండటం సరికాదన్నారు. చమురు ఎవరి దగ్గర కొనుగోలు చేయాలో అమెరికా అధ్యక్షుడు అనుమతి తీసుకోవాల్సి రావడం అమెరికాకు దాసోహమై దేశ సార్వభమత్వాన్ని మంటగలిపారని ఆక్షేపించారు. యుద్ధం జరిగిన భారతదేశం వద్ద గ్యాస్, పెట్రోల్ నిల్వలు ఉన్నాయంటూ ప్రజలపై భారం మోపే విధంగా గ్యాస్ ధరలను పెంచడం హేయమైన చర్య అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మంగళపల్లి మల్లయ్య, చంద్రయ్య, కుమారస్వామి, యాకయ్య, దూడయ్య, యాకయ్య, పురుషోత్తం, కుమార్, యాకన్న, మహేందర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## నడికూడలో ఖుషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలి..

### తెలంగాణ రైతు రక్షణ సమితి మండల అధ్యక్షుడు వాంకే రాజు

**ప్రజాపక్షం/నడికూడ:** హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలో ఖుషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి నడికూడ మండల అధ్యక్షుడు వంకే రాజు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సంబంధిత చిన్న సమస్య వచ్చినా పరిష్కారం కోసం చాలా దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పరకాల డివిజన్ కేంద్రంలో ఖుషి విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే నడికూడ మండలంతో పాటు చుట్టుపక్కల ఉన్న మండలాల రైతులకు సులభంగా సేవలు అందుబాటులో ఉంటాయని రైతులకు సాంకేతిక సలహాలు,పంటలపై మార్గదర్శకాలు,ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని మండల కేంద్రంలో ఖుషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ప్రజావాణికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ వరంగల్ :** ప్రజావాణికి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజావాణికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుదారుల సమక్షంలోనే చర్చించి సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజావాణిలో అందిన వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 136 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 60, జీడబ్ల్యూఎంసీకి సంబంధించినవి 15, ఇతర శాఖలకు సంబంధించినవి 61 దరఖాస్తులు ఉన్నట్లు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వచ్చిన నేపథ్యంలో వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేసి త్వరితగతిన పరిష్కారం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వైవి గణేష్, డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి, హౌసింగ్ పిడి శ్రీవాణి, డిడబ్ల్యూవో రాజమణి, డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో రక్తదాన శిబిరం

**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా శాఖ కార్యాల ప్రాంగణంలో సోమవారం జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్తదానశిభిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధిగా హనుమకొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చాహత్ బాజ్ పాయ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగినది.అనంతరం కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఈ గొప్ప సేవా కార్యక్రమమైన రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన జిల్లా పరిపాలనకు అభినందనలు తెలిపారు. రక్తదానం అనేది మనం మానవత్వానికి అందించగల అత్యున్నత సేవలలో ఒకటి అని, ఒక యూనిట్ రక్తం అనేక అమూల్యమైన ప్రాణాలను కాపాడగలదు అన్నారు.ప్రత్యేకంగా వేసవి కాలంలో రక్త బ్యాంకుల్లో రక్తం కొరత ఎక్కువగా ఉంటుందిఅని, అదే సమయంలో అనేక మంది రోగులు నిరంతరం రక్తంపై ఆధారపడి జీవిస్తున్నారని, ముఖ్యంగా థలసీమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఆరోగ్యంగా జీవించడానికి తరచూ రక్త మార్పిడి అవసరం అవుతుందని,వారికి రక్తం అనేది కేవలం అవసరం మాత్రమే కాదు,అది నిజంగా వారి ప్రాణాధారం అన్నారు.ఈ సందర్భంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం, అవసరమైన వారికి సమయానికి రక్తం అందేలా చూడడంలో ఎంతో ముఖ్యమైన, ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తోంది అన్నారు. రక్తదాన శిబిరం లోహనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు: పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి అకవారం శ్రీనివాస్ కుమార్, టి. ఎన్. జి. ఓ. ప్రెసిడెంట్ ఆకుల రాజేందర్, టి. జి. ఓ. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు, ఉద్యోగ సంఘ నాయకులు బైరి సోమయ్య, ప్రవీణ్, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, కోలా రాజేష్ కుమార్, మాధవ రెడ్డి, లక్ష్మి ప్రసాద్, విజయలక్ష్మి , కిరణ్, శ్యామ్ సుందర్, ఫణికల రాజేష్, యం. ఆర్. ఓ లు : బావు సింగ్, జగన్ మోహన్ రెడ్డి, ఖజానా శాఖ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, చంద్ర శేఖర్, దయాకర్, ప్రసాద్, ఉదయ్ భాస్కర్,ఉద్యోగ సంఘాలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం శిబిరం దిగ్విజయం చేశారు.

## రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం /జనగామ:**జనగామ పట్టణంలోని బాణాపురం సమీపంలో యశ్వంతాపూర్‌గ్వాలియర్ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం మృతుడి ఒంటిపై బ్లూ టీ షర్ట్, జీన్స్ పాయింట్ మాత్రమే ఉన్నాయని, చేతికి కంకణ దారము ఉందన్నారు. తల వెంట్రుకలు చిన్నవిగా కలిగి ఉన్నాడని ఇవి తప్ప ఎలాంటి ఆధారాలు లేవన్నారు. ఎవరికైనా అనుమానాలు ఉంటే జనగామ రైల్వే పోలీసులను సంప్రదించాలన్నారు.

## కెజిబివి, యుఆర్ఎస్, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలి

**ప్రజాపక్షం /జనగామ:**కెజిబివి, యుఆర్ఎస్, ఎస్ఎస్ఎ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని టిఎస్ యూటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి చంద్రశేఖర్‌రావు, ఎం వెంకటేష్ డిమాండ్ చేశారు. టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రెండో దశ పోరాటంలో భాగంగా జిల్లా కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెజిబివి, యుఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేసే ఉద్యోగులు గత కొంత కాలంగా చాలి చాలని వేతనాలతో పనిచేస్తున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న కోర్టు ఉత్తర్వులకు ప్రభుత్వాలు పాటించాలన్నారు. మనిమం టైం స్కేల్ అమలు చేస్తూ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, 29 రోజుల సమ్మె వేతనాలు ఇవ్వాలని, పిఆర్‌సి సిఫారసుల ప్రకారం ప్రతి సంవత్సరం వెయ్యి రూపాయల చొప్పున ఇంక్రిమెంట్ పెంచాలని, డిఎస్సీ నియామకాల్లో వేయిటేజ్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, దయాకర్, శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

## జనగామ కలెక్టర్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**ప్రజాపక్షం /జనగామ:**జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూపై వనిత టీ స్టాల్ నిర్వాహకరాలు పాలమాకుల చిన్నమంజు సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తన టీ స్టాల్ తొలగించడం కోసం యత్నించడం, విద్యుత్ సరఫరా నిలిపివేయడంపై కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ, డిఆర్‌డిఎ పిడి వసంత, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లుపై ఫిర్యాదు చేశారు. డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో గత ఆరు మాసాల క్రితం కలెక్టరేట్ గోడను ఆనుకొని టీ స్టాల్ ఏర్పాటు చేయగా అప్పటి కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ప్రారంభించారు. అయితే కొత్తగా వచ్చిన కలెక్టర్ తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించగా ఈ నెల 11న తొలగించడం కోసం ప్రయత్నం జరిగింది. ఆ తరువాత ఎంపి చామలకు వినతిపత్రం సమర్పించగా ఆయన కలెక్టర్‌కు లేఖ ఇచ్చారు. సోమవారం గ్రీవెన్స్‌లో తన షాపు కొనసాగేలా చూడాలని వినతిపత్రం సమర్పించారు. ఈ క్రమంతో తమను అవమానించేలా కలెక్టర్ మాట్లాడారంటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే వీరి వెనక కొందరు సిపిఎం నాయకులు ఉండడం, వారు చెప్పినట్లే పోలీసులకు ఫిర్యాదు చేశారన్న చర్చ జరుగుతుంది.

## పంచాయతి రాజ్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** గ్రామాలలో వార్డు సభ్యులుగా గెలుపొందిన వారందరు పంచాయితిరాజ్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జి ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో రైతు వేధికలో 15 గ్రామ పంచాయతీలలో గెలుపొందిన వార్డు మెంబర్లందరికీ ఐదు రోజుల శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. వార్డు సభ్యుల బాధ్యతలు పరిశుభ్రత, పారిశుధ్యం, పంచాయితి కార్యదర్శుల విధులను మొదలుకొని గ్రామ పంచాయితి వార్డులపై వార్డు సభ్యులకు అవగాహన ఉన్నప్పుడు పంచాయితి పాలనను సక్రమంగా నిర్వహించగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి , వివిధ గ్రామాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలతోనే నిరుపేదల అభివృద్ధి

## జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి



ప్రజాపక్షం/ఖిలా వరంగల్:సహకార సంఘాలతోనే నిరుపేదలు అభివృద్ధి చెందుతారని జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి అన్నారు. వరంగల్ నగరంలోని నయీమ్‌నగర్, విద్యారణ్యపురి గంగపుత్ర(బెస్త) పరపతి సంఘం రెండవ వార్షిక సమావేశం అధ్యక్షులు పి మహిపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా సహకార శాఖ అధికారి సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సహకార సూక్తి, పరస్పర సహాయ సహకార సంఘం ఏర్పాటు వలన చట్టపరంగా సంఘంకు వర్తించే అధికారం, బాధ్యతలు, రుణ గ్రహీతలు డిఫాల్ట్ అయినచో చట్టపరమైన చర్యలపై తెలిపారు. హనుమకొండ సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ జగన్ మోహన్‌రావు, అధ్యక్షులు పి మహిపాల్ మాట్లాడుతూ 2025 మ్యాక్స్ చట్టం ప్రకారం సహకార సంఘం ఏర్పాటు చేసుకునే ఆలోచన అభినందనీయమని తెలిపారు. ఇట్టి విషయమై వారు సంఘ సభ్యులను అభినందించి సత్యరమే మీ దరఖాస్తులను పరిశీలించి రిజిస్ట్రేషన్ చేయాలని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 60 మంది పరపతి సంఘం సభ్యులు హాజరయ్యారు. వార్షిక నివేదికను కోశాధికారి సభలో ప్రవేశ పెట్టగా సభ్యులు ఆమోదించారు.

# సాయిరెడ్డిపల్లిలో సిసి రోడ్డుకు శంకుస్థాపన



ప్రజాపక్షం/నెక్కొండ:గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటుందని నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామాభివృద్ధికి మరో అడుగు పడింది. ఈజీఎస్ నిధుల నుండి రూ.5లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. పెద్దిరెడ్డి ఇంటి నుండి శ్యామల కృష్ణారెడ్డి ఇంటి వరకు నిర్మించనున్న ఈ రహదారికి నర్సంపేట నియోజకవర్గ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక వసతుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రహదారులు, డ్రైయినేజీలు, తాగునీటి వంటి పనులు చేపట్టేందుకు ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కృషి చేస్తున్నామని చెప్పారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ఈ సిసి రోడ్డు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పుడు ముందుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్ చౌహన్, సాయిరెడ్డిపల్లి సర్పంచ్ బందారుపల్లి వినయకుమారి శ్రీనివాస్ రావు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్చ నాయక్, సీనియర్ నాయకులు మెడిద సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ పెండ్లి రవి, పాలక వర్గ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బ్యాంక్ ఉద్యోగాలు సాధించిన మడిపల్లి యువకులు

ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన ముగ్గురు చిన్ననాటి మిత్రులు కష్టపడి చదివి తమ లక్ష్యాన్ని సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారు. గ్రామానికి చెందిన భూక్య సాగర్, భూక్య అనిల్, భూక్య సురేష్ రూరల్ గ్రామీణ బ్యాంక్‌లో ఉద్యోగాలు సాధించి తమ స్వగ్రామానికి గర్వకారణంగా నిలిచారు. పేదరికం మధ్య పెరిగిన ఈ ముగ్గురు మిత్రులు చిన్ననాటి నుండే ఒకే పాఠశాలలో చదువుకుంటూ ఒకే లక్ష్యంతో ముందుకు సాగారు. ఆర్థిక ఇబ్బందులు, పరిస్థితుల ఒత్తిడులు ఉన్నప్పటికీ తమ లక్ష్యాన్ని వదలకుండా నిరంతరం కష్టపడి చదువుకున్నారు. ఒకరికి ఒకరు తోడుగా నిలుస్తూ స్నేహాన్ని బలంగా చేసుకుంటూ తమ కలలను సాకారం చేసుకున్నారు. కాలం ఎన్నో పరీక్షలు పెట్టినా, పరిస్థితులు ఎన్నో సవాళ్లు విసిరినా ఈ ముగ్గురు మిత్రులు వెనక్కి తగ్గలేదు. పట్టుదల, సహనం, కృషి అనే ఆయుధాలతో ముందుకు సాగి చివరకు రూరల్ గ్రామీణ బ్యాంక్‌లో ఉద్యోగాలు సాధించి విజయాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మడిపల్లి గ్రామ సర్పంచ్ అనూష వినోద్ లోక్ నాయక్ ముగ్గురు యువకులను అభినందించారు. గ్రామంలోని సాధారణ కుటుంబాల నుండి వచ్చిన యువకులు కష్టపడి చదివి మంచి స్థాయికి చేరుకోవడం గర్వకారణమని తెలిపారు. గ్రామ యువత వీరిని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదువుకుంటే జీవితంలో మంచి అవకాశాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు.మడిపల్లి గ్రామం నుండి వచ్చిన ఈ విజయగాథ ప్రస్తుతం స్థానిక యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. కష్టపడిన వేసిన, (చదివిన చదువు) అడుగులు ఎప్పుడు ఖాళీగా వృధాగా తిరిగి రావని ఈ ముగ్గురు మిత్రులు విజయం మరోసారి లోకానికి చాటి చెప్పింది.

# ప్రభుత్వ పథకాల సమర్థవంత అమలుకు జనగణన



ప్రజాపక్షం/ములుగు:దేశాభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలుకు జనాభా గణన 2027 కీలకమని అధికారులు తెలిపారు. జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ కార్యాలయానికి చెందిన గణాంక అధికారులు హోబాలాల్, సరళ శిక్షణ ఇచ్చారు. జిల్లాలో జనాభా గణన 2027 నిర్వహణకు సంబంధించి జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు గణన ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈసారి దేశంలో తొలిసారిగా జనాభా గణనను డిజిటల్ విధానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌ల ద్వారా గణన ప్రక్రియ చేపట్టనున్నట్లు వివరించారు. అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలు, పట్టణాలల్లోని వార్డులను గణన బ్యాంకులుగా విభజించే విధానం, గణన నిర్వహణకు సంబంధించిన విధానాలపై అధికారులకు శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనాభా లెక్కల అధికారి సిపిఓ ప్రకాష్, గణాంక అధికారి లాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కంప్యూటర్ ఆపరేటర్లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలల్లో దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/రాయపర్తి:తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడా పాఠశాలకు 2026 సంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవేశానికి గాను మంగళవారం అర్హులైన విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9గంటలకు ఎంపిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ నమోదు కాపీతో పాటు మూడవ తరగతి బోనో ఫైడ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో హాజరు కావాలని కోరారు.

## నేడు బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్ వేలం

ప్రజాపక్షం/రాయపర్తి:మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో గ్రామ పంచాయతీ ఆధీనంలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌కు మంగళవారం వేలం పాటు నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి వల్లె వినోద్‌కుమార్ తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి సమక్షంలో షాపింగ్ కాంప్లెక్స్ బహిరంగ వేలం పాట ఉంటుందని, ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

ప్రజాపక్షం/రాయపర్తి:వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి అమ్మమ్మ గుండాల లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశ దిన కర్మ కార్యక్రమంలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.మాజీ ఎంపిపి జనుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటిసి రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, లేతాకుల రంగారెడ్డి, పాల్గొన్నారు.

## దశ దిన కర్మకు హాజరైన కుంజ సూర్య

ప్రజాపక్షం/తాడ్వాయి:మండలంలోని ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామ ములుగు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాలిగపు జంపయ్య బాబాయ్ అయిన జాలిగపు భద్రయ్య ఇటీవల కాలంలో మరణించగా వారి దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ కుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి దేవరనేని నేపాల్ రావు, ఊరట్టం ఉప సర్పంచ్ కాక రంజిత్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్, వార్డు సభ్యులు దేవులపల్లి రాజయ్య, సీనియర్ నాయకులు పోలేబోయిన రాంబాబు, జిల్లా యువజన నాయకులు కపాల్గొన్నారు.

## బల్దియా ప్రధాన కార్యాయంలో గ్రీవెన్స్ కార్యక్రమం



ప్రజాపక్షం/ఖిలావరంగల్:బల్దియా ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చంద్రశేఖర్ వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన వినతులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 35, ఇంజనీరింగ్ 17, రెవెన్యూ 14, హెల్త్, శానిటేషన్ 05, నీటి సరఫరా 05, మొత్తం 76గా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, అకౌంట్స్ అధికారి శివలింగం, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల్‌రావు, డిఈ సంతోష్ కుమార్, సానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్, సానిటరీ ఇన్స్‌స్పెక్టర్లు, పాల్గొన్నారు.

## నెక్కొండలో ఇజిఎస్ పనులపై సోషల్ ఆడిట్

ప్రజాపక్షం/నెక్కొండ:వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం(ఎంజిఎన్ఆర్ఈజిఎస్) పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మండలంలోని 39 గ్రామ పంచాయతీల పరిధిలో 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు జరిగిన ఈజిఎస్ పనులపై ఇప్పటికే గ్రామాలలో ప్రభుత్వం పంపించిన ప్రత్యేక బృందాలు గ్రామాల వారీగా ఈజిఎస్ ద్వారా జరిగిన పనులపై నిర్వహించినా ఆడిట్ నివేదికను 17న జరగబోయే మండల సోషల్ ఆడిట్‌లో వినిపించనున్నారు. సామాజిక పరిశీలన చేపట్టనున్నారు. ఈ మేరకు నిర్వహించే ప్రజా విచారణ కార్యక్రమం ఈ నెల 17వ తేదీ ఉదయం 10గంటలకు నెక్కొండ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో చేపట్టిన ఉపాధిహామీ పనులు, నిధుల వినియోగం, అమలు విధానం తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలన జరగనుంది. సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, కార్మికులు అలాగే ప్రజలు హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించాలని అధికారులు కోరారు. సోషల్ ఆడిట్ ద్వారా ఉపాధి హామీ పథకం అమలు పారదర్శకంగా కొనసాగేందుకు దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

## వరిసాగుపై అవగాహన సదస్సు



ప్రజాపక్షం/నెక్కొండ:నెక్కొండ మండలం తోపనపల్లె రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) సహకారంతో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో వరిలో ప్రాధాన్య రకాల ప్రోత్సాహకం, స్వల్ప, మధ్యస్త, దీర్ఘకాలిక రకాల సాగు విధానాలపై రైతులకు వివరించారు. అలాగే రైతులు స్వయంగా నాణ్యమైన విత్తనాన్ని ఎలా తయారుచేసుకోవాలి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమిటి అనే అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్‌టి పత్తి సాగు వలన కలిగే ప్రతికూల ప్రభావాలు, భూసార పరీక్షల ఆధారంగా రసాయన ఎరువుల వినియోగం, సమీకృత వ్యవసాయం, మంచి వ్యవసాయ పద్ధతుల అవలంబనపై కూడా సూచనలు చేశారు. నూనె పంటల సాగుకు ప్రోత్సాహకంతో పాటు జీవ నియంత్రణ కారకాలైన ట్రైకోడెర్మా విరిడి, సుడోమోనాస్, భాస్వరాన్ని కరిగించే బ్యాక్టీరియా, వేప నూనె వంటి వాటి ఉపయోగాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నాగరాజు, శాస్త్రవేత్త గోన్యా నాయక్, సర్పంచ్ చాగంటి మమత, ఏఈఓలు పాల్గొన్నారు. రైతులు బొప్పిడి కిషన్ రెడ్డి, వీరారెడ్డి, సూరయ్య, సొల్లేటి రవి, తదితరులు, వివిధ గ్రామాల రైతులు హాజరయ్యారు.

## నీటి సంపులో పడి వృద్ధురాలి మృతి

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పెద్ద కోర్పోలు గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మద్దిరాల వరమ్మ(85) అనే వృద్ధురాలు ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందింది. నెక్కొండ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మద్దిరాల వరమ్మ గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఉండేది. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం సుమారు 3గంటల సమయంలో కళ్లు తిరిగి ఇంటి పక్కన ఉన్న నీటి సంపులో పడి పోయింది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు మద్దిరాల సాంబయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.



## పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు పిఆర్‌సిని వెంటనే అమలుచేయాలని, విద్యారంగానికి 18శాతం నిధులు ఈ బడ్జెట్‌లో కెటాయించాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే బడ్జెట్‌లో విద్యారంగ కెటాయింపులు పెంచాలని 18శాతం నిధుల కెటాయింపు ద్వారా విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు. ఆకునూరి మురళి అధ్యక్షతన ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ రిపోర్ట్ అమలు విషయంలో సంఘాలతో చర్చించి కొన్ని అవసరం లేని, అభ్యంతరకరమైన సూచనలు కూడా ఉన్నాయని వాటి విషయంలో ప్రభుత్వం వెంటనే సమావేశం ఏర్పాటుచేసి నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి రమేష్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, బాధ్యులు కనకయ్య, నగేష్,అశోక్, శ్రీనివాస్, తదితరులున్నారు.

## పారిశుధ్య కార్మికులను సన్మానించిన సర్పంచ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** పారిశుద్ధ్య కార్మికులను సర్పంచ్ ధరావత్ అనిత రవీందర్ సోమవారం సన్మానించడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని ధరావత్ తండాలో పారిశుద్ధ్య కార్మికులు ప్రతి రోజు తండాను పరిశుభ్రంగా ఉంచుతూ తండావాసులు అనారోగ్యాలకు గురికాకుండా వాడలన్నీ పచ్చదనంగా ఉండేట్లు చేస్తున్నారన్నారు. వారి సేవలను గుర్తిస్తూ సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కరుణాకర్, ఉప సర్పంచ్ కమ్లి, వార్డు సభ్యులు, నాయకులు అమర్‌సింగ్, రాజేష్, మధుకర్, మంజుల, రాజమణి, కిషన్, దేవు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:**మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో రంజాన్ పండుగ ఉపవాస దీక్ష సందర్భంగా సోమవారం స్థానిక మజీద్‌లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సర్పంచ్ రవి, మత గురువు ఇనాయత్ రసూల్, మాజీ ఎంపీటీసీ జాకీర్, నాయకులు రసూల్, గౌస్ పాషా, యాకూబ్ పాషా, ఖాజా, అబ్బాస్, షబ్బీర్, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు విస్మరించిన కాంగ్రెస్

**ప్రజాపక్షం/ములుగు:**ప్రజా సమస్యలను ప్రభుత్వం విస్మరించిందని, వెంటనే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమైములుగు బిజెపి మండలాధ్యక్షుడు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని దీని కోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, అలాగే వృద్ధులకు, వితంతువులకు, రైతులకు రైతు భరోసా, వికలాంగులకు కొత్త పెన్షన్లను వెంటనే చెల్లించాలని, కళ్యాణలక్ష్మి, భూ సమస్యల పరిష్కారం, అదే విధంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, మౌళిక సదుపాయాలు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదని, అదేవిధంగా ములుగు మున్సిపాలిటీలో కూడా అంతర్గత రోడ్లు, డ్రైయినేజీలు వేసి రాబోయే వర్షాకాల సమయం వరకు రోడ్లపై నీరు నిలువకుండా చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి మండల పరిధిలోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి అజ్మీరా సీతారాంనాయక్, జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, నాయకులు భూక్య రాజు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవీంద్రచారి, నగరపు రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకాల కృష్ణకర్‌రావు, గంగిశెట్టి రాజ్ కుమార్, ఇమ్మడి రాకేష్, హేమాద్రి, విజేందర్, లకావత్ రాజ్ కుమార్, కుక్కల పవన్, రవి రెడ్డి, రాకేష్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండల కేంద్రంలోని గాంధీనగర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ నుండి లైన్ ఇన్స్పెక్టర్ రామచందర్ పోలీసు శాఖ నుండి విలేజ్ పోలీస్ ఆఫీసర్ నరోత్తం రెడ్డి ఏఎస్ఐ హాజరైనారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పరిష్కరించుకోవడానికి ప్రజావాణి మంచి వేదిక అని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సభ్యులు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి భారతి ఉప సర్పంచ్ వల్లపు మహేష్ వార్డు సభ్యులు కూరాకుల సురేష్ లాకావత్ ఈర్య లిక్కి కుమారస్వామి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### ఒకే రోజు అత్యధికంగా 238అర్జీలు

**ప్రజాపక్షం/జనగామ:**ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన గ్రీవెన్స్‌కు భారత సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. వివిధ సమస్యలపై 238 మంది అర్జీలు సమర్పించారు. పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామానికి చెందిన బి వసంత గత 12 ఏళ్లుగీఆ జగిత్యాల జిల్ల పొలాస గ్రామంలో జీవనం సాగిస్తున్నానని గుంట భూమి కూడా లేదని తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. తరిగొప్పుల మండలం ఎన్యానాయక్ తండాకు చెందిన ఎం నిర్మల తనకు ఒక గుంట భూమి పట్టా పాస్‌బుక్ అయిందని, ఆర్‌డిఓ లాగిన్‌లో ఉన్నందున పరిష్కరించాలని కోరారు. లింగాలఘనపురం మండలం వడిచర్ల గ్రామానికి చెందిన రమాదేవి తనకు సొంత ఇల్లు సొంత స్థలం లేదని అద్దె ఇంట్లో ఉంటున్నందున ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని వీవర్స్ కాలనీకి చెందిన పెంట సోమలక్ష్మి గత ప్రజాపాలన కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకున్నారన తమకు సొంత ఇంటి స్థలం లేనందున డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇప్పించాలని కోరారు. జిల్లా కేంద్రంలోని బాలాజీనగర్‌కు చెందిఇన గౌరోజు సదాశివరావు హైదరాబాద్ రోడ్డులోన కెనాల్ కాలువ పక్కన ప్లాట్ కలదని కెనాల్ కాలువలో ప్లాట్ పోయినందున నష్టపరిహారం ఇప్పించాలన కోరారు. ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తులకు కలెక్టర్ క్షుణంగా పరిశీలించి సంబందిత శాఖల అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు పరిష్కరించేందుకు నిర్ణీత సమయం ఇచ్చి అప్పటి లోగా పరిష్కరించాలని ఆదేశం చారు. ఈ ప్రజావాణిలో ఆర్‌డిఓ గోపిరాం, వెంకన్న, డిఆర్‌డిఓ వసంత, డిఏఓ అంబికాసోని,తో పాటు వివిధ శాఖల ధికారులు పాల్గొన్నారు. ధరఖాస్తుల్లో అత్యధికంగా హౌసింగ్ శాఖకు సంబందించినవే ఉన్నాయి. 238 ధరఖాస్తు రాగా అందులో 57 ధరఖాస్తులు గృహ నిర్మాణ శాఖకుఏ సంబందించినవే.

ఇందిరామహిళ శక్తి స్టాల్లను తొలగించొద్దని వినతి

ఇందిరామహిళా శక్తి స్టాళ్లను తొలగించొద్దని బాధితులతో పాటు సిపిఎం నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. వనిత టీ స్టాల్, విజయ మిల్క్ పార్లర్ యజమానులు పాలమాకుల చిన్న మంజుల, పొత్కనూరి విజయలక్ష్మిలు భువనగిర పార్లమెంట్ సభ్యులు చామల కిరన్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన లేఖను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు వద్దకు వెళ్లిన సిపిఎం నాయకులకు మీరెవరు, ఎందుకు వచ్చారంటు ప్రశ్నించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ పార్టీగా ప్రజల సమస్యలపై వచ్చామని చెబుతూ రాజకీయ పార్టీల పట్ల కలెక్టర్ వ్యక్తిగత పద్ధతిగా మాట్లాడుతున్నారని అన్నారు. డబ్బాలు మీ ఇంటి ముందు వేస్కొండని మాట్లాడడం సరియైంది కాదని జిల్లాలో ఇప్పటి వరకు ఎవరు ఇలాంటి వాఖ్యలు చేయలేదన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై కలెక్టర్ దృష్టి సారించాలని కోరారు.



## ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా చేస్తున్న యుద్ధం తక్షణమే ఆపాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఆపాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి కోరడం జరిగింది. సోమవారం మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా సీపీఐ పార్టీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదగిరి హాజరై మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడు సిలిండర్ దొరకక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నాడని దృష్ట్యా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుని ఇరుదేశాల మధ్య యుద్ధ ఆపేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, పార్టీ నాయకులు దానియల్, అంజయ్య, ఎల్లయ్య, మురళి, ఏలియా, కృపానందం, సుధాకర్, శ్రీకాంత్, ప్రవీణ్, వెంకటయ్య, మల్లేష్, దయాకర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

**బచ్చన్నపేట:** ప్రపంచ శాంతిని కాపాడాలని, ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని తక్షణమే ఆపాలని సీపీఐ మండల తాత్కాలిక కార్యదర్శి బుర్రెడ్డి ప్రతాప్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మండల కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపి ప్రభుత్వ విధానాల వల్ల సామాన్యుడిపై భారాలు పెరుగుతున్నాయని విమర్శించారు. అంతర్జాతీయ ఉద్రిక్తతల సాకుతో దేశంలో గ్యాస్, డిజిల్ ధరలను విపరీతంగా పెంచడం అన్యాయమన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు ఐలయ్య, శాంతయ్య, బాలరాజు,కమలమ్మ, పద్మ, పాల్గొన్నారు.

## భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను బచ్చన్నపేట ఎ స్ఐ ఎస్‌కే హమీద్ సోమవారం పట్టుకున్నారు. వారి వద్ద నుండి సు మారు 25 టన్నుల 70 కేజీల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నా రు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు గుగులోతు గోపి, రాందాస్ కలిసి రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీసులకు సమాచా రం రాగా డిసిఎం వాహనం, ఒక టాటా ఏస్ వాహనంలో భారీ ఎ త్తున బియ్యం తరలిస్తుండగా మన్‌సాన్‌పల్లిజగదేవ్‌పూర్ మధ్య తనిఖీ లు చేస్తుండగా పట్టుబడ్డారన్నారు. నిందితులను అదుపులోకి తీసుకు ని కేసు నమోదుచేసి బియ్యంతోపాటు రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రభుత్వ సొమ్ము పక్కదారి పట్టిస్తూ అక్రమ వ్యా పారాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.



## బాయ్స్‌హాస్టల్‌ను తనిఖీ చేసిన జెసి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామలోని ప్రభుత్వ ఎస్సీడీడీ బాయ్స్ హాస్టల్, టిఎంఆర్‌జెసి బాయ్స్ హాస్టల్‌ని అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, స్టాక్ రిజిస్టర్లు, స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్‌లను ఆయన పరిశీలించడం జరిగింది. హాస్టల్ నిర్వహణ, భోజనం తయారీ, స్టాఫ్ అటెండెన్స్ మీద సంబంధిత ప్రిన్సిపల్స్‌కు, వార్డెన్స్‌లకు జేసి సూచనలు చేయడం జరిగింది.

## కనీస వేతనం అమలుచేయాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** కెజిబివి, యూఆర్ఎస్ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు నిర్ణయించి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మదూరి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రెండో దశ పోరాటంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో వారు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంవత్సరాలుగా కెజిబివి, యూఆర్ఎస్ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు తక్కువ వేతనాలతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు మినిమం పే స్కేల్ ఇస్తూ ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో శ్రీనివాస్, దయాకర్, శ్రీనివాస్, కరుణాకర్, తదితరులున్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని డాక్యతాండాలో సిసి రోడ్ల నిర్మాణానికి సోమవారం కొబ్బరికాయ కొట్టి పనులను తాండ సర్పంచి గుగులోత్ స్వప్న హీరాలాల్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచి స్వప్న మాట్లాడుతూ, తండాలో ప్రతి వీధిలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులు మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు విట్టల్, నాయకులు తులసిరామ్, ప్రేమ్ కుమార్, గణేష్, జనార్ధన్ రెడ్డి, రవి, రాంచంధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లు డబ్బులు డిమాండ్ ఆపాలి: డిఎస్‌పి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** ట్రాన్స్ జెండర్లు శుభకార్యాలలో డబ్బులు డిమాండ్ చేసి ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని, బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మెదక్ డిఎస్‌పి ప్రసన్నకుమార్ హెచ్చరించారు. సోమవారం పాపన్నపేటలోని మంజీరా గార్డెన్స్ లో ట్రాన్స్ జెండర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సొసైటీలో అందరూ భాగస్వాములే అని, వివిధ గ్రామాలు, ఏడుపాయల్లో శుభ కార్యాలలో ఇష్టారీతిన డబ్బులు డిమాండ్ చేయవద్దన్నారు. గౌరవంగా ప్రవర్తించని యెడల చట్టం పరంగా చర్యలు ఉంటాయన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి హేమాభార్గవి, సీఐ జార్జి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రేగోడ్‌లో తై బజార్ వేలం

**ప్రజాపక్షం/రేగోడ్:** మెదక్ జిల్లా రేగోడ్ మండల కేంద్రంలో రేగోడ్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 18 బుధవారం ఉదయం 11గంటలకు తై బజార్ వేలం పాట జరుగుతుందని, వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా వారి పేరును నమోదు చేసుకోవాలని పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్ తెలిపారు

## రేపటి నుంచి భర్మస్వామి జాతర ఉత్సవాలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** రేపటి నుంచి మూడు రోజుల పాటు పిల్లుట్ల భర్మస్వామి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ పిల్లి శివకుమార్ అన్నారు. ఆలయాన్ని దాతల సహాయంతో మరింత అభివృద్ధి చేస్తామని, కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్థులందరి సహకారంతో ఉగాది రోజు స్వామివారి రథోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నట్టు వారు తెలిపారు.

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

### మహిళ భుజం నుండి 750 గ్రాముల కణితి తొలగింపు



**ప్రజాపక్షం / గజ్వేల్ :** గజ్వేల్ లోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైద్యులు మరో సారి తమ నైపుణ్యత చాటుకున్నారు. ఆర్థిక స్థోమత లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించలేని నిరుపేద రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందిస్తూ వారు ఆదర్శంగా నిలిచారు. ఈ క్రమంలో పట్టణానికి చెందిన జ్యోతి (32) అనే మహిళ గత కొంతకాలంగా కుడి భుజంపై పెద్ద కణితి (ట్యూమర్) సమస్యతో బాధపడుతోంది. ఆర్థిక స్థోమత లేని ఆ కుటుంబం జిల్లా ఆసుపత్రి వైద్యులను ఆశ్రయించింది. కాగా రోగి జ్యోతి పరిస్థితి గమనించిన వైద్యులు వెంటనే అవసరమైన పరీక్షలు నిర్వహించి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించి వైద్యుల బృందం తగు ఆపరేషన్ చేసింది. దీంతో సుమారు 750 గ్రాముల బరువున్న ట్యూమర్ (నియోప్లాం) విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం బాధితురాలు జ్యోతి ఆరోగ్యం నిలకడగా ఉండి కోలుకుంటున్నట్లు వైద్యులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమని చెప్పారు. శరీరంలోని కణాలు అసాధారణంగా పెరగడంతో డిఎన్ఎ మార్పులు, రేడియేషన్ లేదా జన్యుపరమైన కారణాలతో ఇలాంటి ట్యూమర్లు రానున్నట్లు తెలిపారు. శరీరంలో ఎక్కడైనా అసాధారణ గడ్డలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించు కోవాలని, క్లిష్టమైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన జనరల్ సర్జన్ డాక్టర్ ప్రేమ్ కిషోర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ మహిపాల్, డాక్టర్ ఇస్రత్, ఓటీ టెక్నీషియన్లు సునీల్, రాజ్‌కుమార్, స్టాఫ్ నర్సులు రాజు, పావని, ఆస్మాను అభినందించారు. రుగైన వైద్యం అందించిన వైద్య బృందానికి రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# లీప్ స్పేస్‌పై ‘గీతం’లో శిక్షణ

**ప్రజాపక్షం/ పటన్‌చెరు :** గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులోని విజ్ఞాన వనరుల కేంద్రం (కెఆర్‌సి ,గ్రంథాయలయం) ఆధ్వర్యంలో సైన్స్ డైరెక్ట్ ఎఐ సాధనం లీప్ స్పేస్‌పై ఒకరోజు ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పరిశోధకుల పండిత సాహిత్యాన్ని మరింత సమర్థవంతంగా కనుగొని విశ్లేషించి సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. ఎల్సెవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలిక వర్మ ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకురాలిగా వ్యవహరించారు. ఆధునాతన సాహిత్య ఆవిష్కరణ, పరిశోధన, విద్యా సహకారం కోసం సైన్స్ డైరెక్టర్ ఎఐ ఆధారిత ప్లాట్ ఫామ్ లీప్ స్పేస్‌ను ఉపయోగించడంపై ఆమె ఆచరణాత్మక మార్గ దర్శకత్వాన్ని అందించారు. ఇందులో భాగంగా లోతైన పరిశోధన రూపొందించడానికి స్కోపస్ డేటా సైన్స్ డైరెక్టర్ పూర్తి టెక్స్ట్ వనరులను ఈ సాధనం ఎలా ప్రభావితం చేస్తుందో ఆమె వివరించారు. అంశాలను అన్వేషించడం నిపుణులను కనుగొనడం, నిధుల లభ్యత వంటి కీలక అంశాలు ఈ శిక్షణలో ఉన్నాయి. ఇవి పరిశోధకులు వర్ధమాన పరిశోధనా రంగాలను అన్వేషించడానికి ,అలాగే సహకార నిధుల అవకాశాలను గుర్తించడానికి వీలు కల్పిస్తాయి. అంశాల అన్వేషణలో భాగంగా సాలిడ్ స్టేట్ బ్యాటరీ టెక్నాలజీలో పరిణామాలు, మానవ ఆరోగ్యంపై మైక్రోప్లాస్టిక్ ప్రభావం చుట్టూ తలెత్తుతున్న ప్రశ్నలు సీఆర్ ఐఎస్పీ జన్యు సవరణలో ఇటీవల పురోగతులు, చర్చలు వంటి ప్రస్తుత పరిశోధనాంశాలను ఆమె వివరించారు. తొలుత గీతం చేపడుతున్న పరిశోదనా ప్రాజెక్టులకు ఎల్స్ వియర్ ఏలా మద్దతు ఇస్తోంది ఆ సంస్థకు చెందిన ప్రణవ్ శుక్లా వివరించారు. గీతంలోని వివిద విభాగాల ఆద్యాపకులు పరిశోదక విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కేఆర్‌సి డైరెక్టర్ స్పిఎ బాలసుబ్రమణియన్ ,ఉప గ్రంథపాలకుడు కె. రామకృష్ణ ల పర్యవేక్షణలో ఈ ఆచరణాత్మక ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా సహాయ గ్రంథపాలకుడు కె. దుర్గాప్రసాద్ సమన్వయం చేశారు.

# డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య పురస్కారం



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేట జిల్లా బందారంకు చెందిన ప్రఖ్యాత కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం వరించింది. కరోనా ఉపద్రవ కాలంలో రచించిన ‘అనిమేష ‘దీర్ఘకవిత సంపుటికి వచన కవిత్వ విభాగంలో ఈ అవార్డు వరించింది. సిద్దిపేట జిల్లా బందారంలో 1955 డిసెంబర్ 6న ఆయన జన్మించారు. తండ్రిపేరు బాలసిధారెడ్డి, తల్లిపేరు రత్నమాల,భార్య మల్లీశ్వరీ, కూతురు వీక్షణ ఉన్నారు. ప్రాథమిక విద్య, బందారం. వెల్కటూరు, దుద్దెడ, ఉన్నత విద్య సిద్దిపేటలో అభ్యసించారు. సిద్దిపేట డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ ఉత్తీర్ణులైనారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎ తెలుగు, పిజి విద్యను పూర్తి చేశారు. ఆధునిక తెలుగు కవిత్వంలో సూర్యుడు అనే అంశంపై 1981 ఎంఫీల్ చేశారు. ఆధునిక కవిత్వంవాస్తవికత, ఆదివాస్తవికత అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్‌డి డాక్టరేట్ పట్టా పొందారు. సిద్దిపేట,కామారెడ్డి డిగ్రీ కళాశాల్లో తెలుగు లెక్చరర్‌గా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించారు. సిధారెడ్డికి ప్రాథమిక విద్య దశలో కవిత్వంపై ఆసక్తి ఏర్పడింది. బాల్య దశలో కొమురవెల్లి మల్లికార్జున స్వామిపై మల్లికార్జున శతకాన్ని రచించారు.1985లో ‘భూమి స్వప్నం’ కవితా సంపుటిని వెలువరించారు. సంభాషణ, దివిటి, ప్రాణహిత, ఒక బాధగాదు, నది పుట్టువడి, ఇగురం, ఆవర్తనం. నాగేటి సాళ్లల్ల (పాటల పుస్తకం) బందారం కథలు,కరోనా సమయంలో అనిమేష అనే దీర్ఘ కవితా సంపుటిని వెలువరించారు. తెలుగువిశ్వ విద్యాలయం నుండి ఉత్తమ కవితో పాటు పలు పురస్కారాలు, నంది అవార్డులు సైతం సిధారెడ్డిని వరించాయి. నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అవార్డు వరించటపై మంజీర రచయితల సంఘం, తెలంగాణ రచయితల వేదిక కవులు సంతోషం వ్యక్తం చేసి హర్షం ప్రకటించారు. మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌లు సైతం హర్షం వ్యక్తం చేసి, సిధారెడ్డిని అభినందించారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ మాతృమూర్తికి మాజీ మంత్రి పరామర్శ



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆపోల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి మాతృమూర్తి గూడెం మణెమ్మను సోమవారం ఉదయం రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు. హరీష్‌రావు పరామర్శించారు. చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హరీష్‌రావు తో పాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ,నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.

## కోతులను తరిమేందుకు కొత్త ఆలోచన



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో పెరిగిపోతున్న కోతుల బెడదను అరికట్టేందుకు గ్రామ సర్పంచ్ నీరుడి తుల్చమ్మ, బిక్షపతి ముందుకొచ్చి గ్రామంలో ఉన్న కోతులు మనుషుల మీదికి వచ్చి పిల్లలను పెద్దలను కరవడం జరుగుతుందనె విషయం తెలుసుకొని గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్మికునికి చింపాంజీ వేసి గ్రామంలో వాడవాడన ఉన్న కోతులను తరిమికొట్టడం జరిగింది. గ్రామంలో ఉన్న కోతులు ఇండ్లపై, పంటలపై దాడి చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డికి.. నీలం మధు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ పటన్‌చెరు :** తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్ రెడ్డిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నీలం మదు ముదిరాజ్ సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ సీటు దక్కడం నమ్మకానికి దక్కిన గౌరవం అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్ , గుండ్ల మహేందర్‌రెడ్డి ,ఇస్నాపూర్ కౌన్సిలర్ సంగన గారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్ :** మండల పరిధిలోని కొత్తపేటలో గృహ నిర్మాణం పూర్తైన ఇందిరమ్మ గృహప్రవేశాన్ని ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ జ్యోతితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఉంపిడిఒ మాట్లాడారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి కానున్నట్లు అయన తెలిపారు. మండలంలో మొదటి విడత మంజూరైన ఇళ్లు పూర్థిస్థాయిలో నిర్మాణాలు పూర్తి చేసుకోని ప్రారంభానికి సిద్దంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌజింగు ఎఇ విశాఖ, ఎంపిఒ కాజా మొసినొద్దిన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

**ప్రజాపక్షం / గజ్వేల్ :** ఉద్యమకారుడు, ప్రజా గాయకుడు గిరిపల్లి గ్రామానికి చెందిన నేంటూరి మల్లేశం అప్పుల బాధతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా, సోమవారం బాధిత కుటుంబ సభ్యులను గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేశం మృతి పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి ఆయన ఆర్థిక సహాయం అందించగా, ఆయన వెంట గ్రామ సర్పంచ్ పోసాని రమేష్, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, యాదగిరి, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సహకారంతో " బేటీ జన్మోత్సవ కార్యక్రమం"

**ప్రజాపక్షం/ సంగారెడ్డి** : నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో మహిళా ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కేంద్రం సహకారంతో " బేటీ జన్మోత్సవ కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పుట్టిన ఆడ శిశువులను గౌరవిస్తూ బేటీ జన్మోత్సవ కిట్లను , ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. బాలిక జననాన్ని ఆనందంగా జరుపుకోవడం ద్వారా సమాజంలో బాలికల పట్ల గౌరవ భావం పెంపోదించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బేటీ బచావో బేటీ పడావో పథకం ప్రాముఖ్యతపై కూడా అవగాహన కల్పించడంతో పాటు పని చేసే ప్రదేశాల్లో మహిళలపై జరిగే లైంగిక వేదింపులను నివారించేందుకు రూపొందించిన షోష్ చట్టం గురించి సమగ్రంగా వివరించారు. అలాగే బేటీ జన్మోత్సవ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి మాట్లాడుతూ బాలికల రక్షణ , విద్య , సాధికారతకు ప్రభుత్వ అమలు చేస్తున్న బేటీ బచావో బేటీపడావో కార్యక్రమం ఎంతో కీలకమని తెలిపారు. బాలిక పుట్టినప్పటికి నుంచి ఆమెకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. అదే విధంగా పని చేసే ప్రదేశాల్లో మహిళల భద్రతను కాపాడటానికి పోష్ చట్టం ఎంతో ముఖ్యమని వివరించి మహిళలు తమ హక్కులపై అవగహన కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా హస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, మహిళలకు అవసరమైన వైద్య సేవలు , రక్షణ సదుపాయాలను సమయానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడటం తమ ముఖ్య బాధ్యతగా భావిస్తూ అన్ని రకాల సదుపాయాలను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు. నారాయణఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ సుజాత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన



పోషకాహారం, గర్భధారణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు ,చిన్న పిల్లల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. పిల్లలను క్రమం తప్పకుండా పరిశీలించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రిజినల్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ అనురాధ ,నారాయణఖేడ్, సబ్ ఇన్‌స్పెక్టర్ మొగులయ్య ,కానిస్టేబుల్ మహిళా సాదికారత కేంద్రం సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ టెండర్ ద్వారా రూ.6.55లక్షల ఆదాయం



**ప్రజాపక్షం/పాపన్నపేట** : పాపన్నపేట గ్రామపంచాయతీ మార్కెట్ టెండర్ వేయగా రూ.6.55 లక్షలు ఆదాయం వచ్చినట్లు సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, పంచాయతీ సెక్రెటరీ నహీం తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏడాది పాటు తైబజార్ హక్కు కోసం వేలంపాట నిర్వహించగా పలువురు డిపాజిట్ పెట్టి టెండర లలో పాల్గొన్నారు. రూ.6.55 లక్షలకు హెచ్చు పాట పాడి దున్నశివ దక్కించుకున్నారు. గత సంవత్సరం రూ.5.29 లక్షలకు టెండర్ కాగా ఈ ఏడాది గ్రామ పంచాయతీకి రూ.1.26 లక్షల ఆదాయం అదనంగా వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీశైలం, ఉప సర్పంచ్ సద్దాం, మాజీ ఉప సర్పంచ్ కలీం, నాయకులు చోటు, వల్లందేసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా వారపు సంత వేలం



**ప్రజాపక్షం / సిర్పూర్ టి** : గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం వారసంత వేలం పాటను పారదర్శకంగా నిర్వహించినట్లు కార్యదర్శి తిరుపతి తెలిపారు. సోమవారం సిర్పూర్ టి గ్రామ పంచాయతీ పరిధిలో వారపు సంత నిర్వహణ హక్కుల కోసం వేలం నిర్వహించారు. ఈ వేలంలో దామరపల్లి వెంకటేష్ అత్యధికంగా రూ.4,25,600లకు సంతను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ వారసంత ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరుతుందని, ఈ నిధులను గ్రామాభివృద్ధి పనులకు వినియోగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి



**ప్రజాపక్షం/పాపన్నపేట** : రైతు సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా.. యూరియా ను కృత్రిమ కొరత సృష్టించి కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు సంతోష్ చారి అన్నారు. సోమవారం రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పాపన్నపేటలో తహసీల్దార్ కార్యాలయాల ముందు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ప్రజా సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుతం రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై బిజెపి స్పందించిందన్నారు. కేంద్రం నుండి యూరియా విరివిగా వస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వాన్ని బదనాం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం యూరియా కృత్రిమ కొరత సృష్టించడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రైతు రుణమాఫీ, భరోసా తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి దాని ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ,నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో కూడా పారిశుద్ధ, వీధిదీపాల నిర్వహణ లోపం ఉందని తక్షణమే వాటిని మరమ్మతులు చేపట్టాలని పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిపించాలని, సిబ్బంది జీతభత్యాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.కొండ రాములు, ఆకుల సుధాకర్, శంకరయ్య, చంద్రయ్య, లక్ష్మణ్, బాగేష్, మల్లేశం, మైనార్టీ మోర్చా అధ్యక్షులు గౌస్, ఓబీసీ మోర్చా వడ్లభాగేష్, మండల నాయకులు సంతోష్ గౌడ్, మల్లేశం, దుర్గయ్య, పెంటయ్య నర్సింలు బాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ.. అధ్యక్షురాలుగా అవుసుల భవాని

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట** : మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా అవుసుల భవాని తిరిగి నియామకమయ్యారు. గతంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఉన్న భవాని పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సూచన మేరకు భవాని తిరిగి సోమవారం నాడు గాంధీభవన్ లోని మహిళా కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసిసి మహిళా అధ్యక్షురాలు అలక లాంబ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సూచన మేరకు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆమె తెలిపారు. దీంతో మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా ఆవుసుల భవాని ని తిరిగి నియమించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించినట్లు ఆమె తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహం గద్దె కూల్చడం దురదృష్టకరం

**ప్రజాపక్షం/గజ్వేల్** : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడని, ఆయన విగ్రహ ఏర్పాటుతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, లీగల్ సెల్ నేత కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. వర్గల్ మండలం నాచారం వద్ద అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దె కూల్చిన ప్రాంతాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అట్టడుగున నిలిచిన ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బిసి వర్గాల అభ్యున్నతికి కృషి చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేయగా, అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినట్లు చెప్పారు. అయితే అందరి ఆరాధ్యదైవమైన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గద్దె నిర్మాణ నిర్వాహకులపై పోలీసులు కేసులు నమోదు చేయడం భావ్యం కాదని పేర్కొంటూ రహదారికి సమీపంలో విగ్రహ ఏర్పాటును స్వాగతిస్తూ సంబంధిత అధికారులు అనుమతి ఇవ్వాలని కోరారు. సున్నితమైన ఇలాంటి



అంశాన్ని ఏకపక్ష నిర్ణయాలతో పరిష్కరించలేరని, అన్ని వర్గాలతో చర్చించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంపై యంత్రాంగం, ప్రజాప్రతినిధులు త్వరితగతిన స్పందించి చర్యలు చేపట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండుగళ్ల కిషన్, జిల్లా అధ్యక్షులు ముకంద్ద సుధాకర్, నాచారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు

**ప్రజాపక్షం / పెంచికలపేట్** : మండలంలోని రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని గ్రామ సర్పంచ్ దుర్గం పోషన్న సూచించారు. సోమవారం గుంట్లపేటలో పశువైద్యాధికారి డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. నెల రోజుల పాటు కొనసాగే ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బండి వెంకటాచలం, పశువైద్య సిబ్బంది శివకుమార్, శేఖర్, రైతులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క దాడిలో గాయాలు

**ప్రజాపక్షం / జన్నారం** : గ్రామంలో కుక్కల సంచారం అధికమవడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. లింగయ్యపల్లికి చెందిన యాదగిరి గోపాల్ కుమారుడు ఆదిత్యపై సోమవారం పిచ్చికుక్క అకస్మాత్తుగా దాడి చేసి గాయపరిచింది. బాలుని శరీరంలోని పలుచోట్ల తీవ్ర గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుని పరిస్థితి స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. అధికారులు స్పందించి కుక్కలను పట్టుకొని రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నా రు.

## కేంద్ర సర్కార్ ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తోంది

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్** : గ్రామీణ ప్రాంత కూలీలు, నిరుపేద రైతుల కడుపు నింపుతున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షారెడ్డి విమర్శించారు. వర్గల్, తునికి ఖల్సా, తునికి మక్త, మీనాజీపేట్, శాకారం, అంబర్ పేట గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ కూలీలతో విధానసభలు ఏర్పాటు చేసి ఆమె మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చాలనే దుర్బుద్ధితో... విబిజి రాంజీ పేరుతో కేంద్ర నిధుల్లో కోత విధించి కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర సర్కార్ 40 శాతం నిధులు సమకూర్చాలని పేర్కొంటున్నట్లు ఎద్దేవా చేశారు. వ్యవసాయ కూలీలు, కార్మికుల హక్కులు, వ్యవసాయ అనుబంధ పనులు తొలగించి జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దు చేయాలని కుట్ర చేస్తున్నట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, మండల కాంగ్రెస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు సాయి గౌడ్, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజల ఆరోగ్యభద్రత ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం / వేలేరు** : గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదల ఆరోగ్యాన్ని మెరుగు పరిచే ఉద్దేశమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.సోమవారం వేలేరు మండలకేంద్రంలోని రైతువేదికలో హనుమకొండ జిల్లా డిప్యూటి డిఎం అండ్ హెచ్ఒ డా,డిప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. వేలేరు మండలం ఒక మారుమూల ప్రాంతమని ఈప్రాంతంలో అత్యధికంగా గిరిజనులు, విభిన్న వర్గాలకు చెందిన నిరుపేదలే ఎక్కువగా ఉన్నారని వీరు వైద్య సేవలకోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టి వైద్యం చేయించుకోలేని వారికి ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతగానే దోహద పడుతోందని అన్నారు.ఇలాంటి సదావకాశాలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి,డిప్యూటి డిఎం అండ్ హెచ్ఒ డా,పి ప్రదీప్‌రెడ్డి, ఎన్‌సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.శ్రీనివాస్‌రావు,ఇంచార్జ్ మెడికల్ ఆఫీసర్ డా,నవీన్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పి డా.వైశాలి,హెచ్ఇఒ వెంకటేశ్వర్లు,హెచ్ఎస్(ఎం) కుమారస్వామి, హెచ్ఎస్(ఫ్)ఎం ప్రభావతి, పంచాయితీ కార్యదర్శి రవి, వైద్యసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కౌటం రమేష్‌కు సేవారత్న అవార్డు



**ప్రజాపక్షం/నడికూడ:** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం జోగంపల్లి గ్రామ నివాసి మెపా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్ ముదిరాజ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన సభలో జాతీయ బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ సేవారత్న నేషనల్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా కౌటం రమేష్ మాట్లాడుతూ సేవ చేయడంలోనే నాకు సంతోషం ఉందని ఈ అవార్డు రావడం నాకు సంతోషంగా ఉందని సామాజిక సేవ చేయడంలోనే నాకు సంతృప్తినిచ్చిందని నా సేవలను గుర్తించి ఈ అవార్డు రావడం సంతోషిస్తున్నానని ఈ అవార్డు రావడం పట్ల నాపై బాధ్యతను పెంచిందని నా సేవను గు ర్తించి అవార్డు అందజేసిన బహుజన సా హితి అకాడమీకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. కౌటం రమేష్ ముదిరాజ్ కు మెపా పలువురు శుభాకాంక్షలు తెలియజేశా రు.

## ఈద్గా ప్రాంగణం శుభ్రం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండల కేంద్రంలోని ఈద్గా ప్రాంగణం సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో సోమవారం శుభ్రం చేసారు.ఈ సందర్భంగా డోజర్ సహాయంతో చెట్లు,చెత్తా చెదారాన్ని శుభ్రం చేసారు.రంజాన్ మాసం పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యే ముస్లిం సోదరులకు ఇబ్బందులు లేకుండా శుభ్రం చేసినట్లు హసీనాబానో అక్బర్ ఖాన్ వెల్లడించారు.ఈ సకార్యక్రమంలో జామ మస్జిద్ అధ్యక్షుడు తాజొద్దీన్ పాల్గొన్నారు.

## నూతన మొబైల్ షాప్ ప్రారంభం



**ప్రజాపక్షం/కాటారం:**మండలంలోని చిదినేపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని దంతాలపల్లి గ్రామానికి చెందిన ఎలా రాజేష్ ఆర్‌డి నూతన మొబైల్,సేల్స్ సర్వీస్ షాప్‌ను నాయకుడు బీరెల్లి రజినీ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరసమైన ధరలకు మొబైల్స్ అందుబాటులో ఉంటాయని,సేల్స్,మరియు సర్వీస్ నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలోబీరెల్లి మహేష్,అజయ్ పాల్గొన్నారు.

# దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై పట్టించుకోని పాలకులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** దళితుల సమస్యలను పాలకులు పట్టించు కోవాలని దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల మనోహర్, రెంటాల దేవా కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లో వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ దళితులు స్వాతంత్రం వచ్చి దాదాపు 76 సంవత్సరాలు గడుస్తున్నా దళితుల సమస్య లను పాలకులు పట్టించుకోకుండా పోతున్నారని, ముఖ్యంగా దేశ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలులో జాప్యం చేస్తున్నారని, లాగే జనాభా ఆధారంగా బడ్జెట్లో 20 శాతం నిధులను దళితులకు కేటాయించాల్సింది పోయి కేటాయించిన నిధులలో కోతలు పెడుతున్నారని అన్నారు. దళితులు ఈ విషయాలపై ఎన్నోసార్లు ధర్నాలు, రాస్తారోకోలు ,కలెక్టర్ల దగ్గరికి కూడా ఫిర్యాదు చేసిన పట్టించుకున్న నాధుడే లేడని, ప్రైవేట్ రంగాలలో దళితులకు రిజర్వేషన్ అమలు చేయాలి, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని,ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలని,నూతనంగా ఎస్సీ కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని, దళితులపై జరుగుతున్నటువంటి దాడులు దౌర్జన్యాలు అంటరానితనాన్ని తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా మార్చి 16 నుండి జరగబోయేఅసెంబ్లీ సమావేశాలలో అంబేద్కర్ హస్తం కింద దళితులకు 12 లక్షల రూపాయల దాని గూర్చి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, అత్యధికంగా పేదలు ఇల్లు లేని వారు దళితు లే ఉన్నారు కాబట్టి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో 50 శాతం ఇండ్లను దళితులకే కేటాయించాలని, ఎస్సీ, ఎస్టీ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే బడ్జెట్లో ప్రవేశపెట్టాలని ఎందుకంటే ఈ రియంబర్స్మెంట్ కట్టకుండా ప్రవేట్ కాలేజీల యాజమాన్యాలు డిగ్రీలు పూర్తయినా కూడా పట్టాలు చేతికి ఇవ్వకుండా విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను నానా ఇబ్బందుల కు గురి చేస్తున్నారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్లో వీటికి ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి విద్యార్థులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ ,దళిత హక్కుల పోరాట సమితి ధర్మసాగర్ మండల్ కార్యదర్శి రాజారపు రత్నం పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న రాయిపెల్లి యాకయ్య

**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రాయిపెల్లి యాకయ్య భారత్ విద్యారత్న ఉగాది జీవిత సాఫల్య పురస్కారం, గురుబ్రహ్మ అవార్డును అందుకున్నారు. విద్యా సామాజిక రంగంలో విశిష్టమైన సేవలందిస్తూ ఎంతో మంది బడుగుల జీవితాలకు బాటలు వేస్తూ ఒక వైపు విద్యాభివృద్ధికి పాటుపడుతూ సేవలను గుర్తించి మధర్ థెరిసా వాలంటరీ ఆర్గనైజేషన్ విశాఖపట్నం, గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుబ్రహ్మ, గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యున్నత పురస్కారాన్ని భారత విద్యారత్న అవార్డుతో విజయవాడలో జరిగిన ప్రత్యేక అవార్డు ప్రధానోత్సవంలో యాకయ్యకు అవార్డు గ్రహీత మురళీకృష్ణ, గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ నాగస్వామి నాయక్, భూపతి, మదర్ థెరిసా వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక



అధ్యక్షుడు కె.కృష్ణమూర్తిల చేతుల మీదుగా మెమొంటో, షీల్డ్, ప్రశంసా పత్రాన్ని అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తనకెంతో సంతోషాన్ని ఇచ్చిందని, దీంతో తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. భవిష్యత్తులో పేద పిల్లల విద్యాభ్యున్నతికి పాఠశాల పురగోతికి పాటుపడుతానని చెప్పారు. యాకయ్యను వెంకన్న, కుమారస్వామి, శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్, ముత్తిలింగం, పూర్ణచందర్, మధుకర్‌రెడ్డి, రఘు, శ్రీనివాస్, యాకమల్లయ్య, కుమార్, రమేశ్, రవి, రాజు, రవీంద్ర కుమార్, వెంకన్న, లింగరాజు, సుధాకర్, శ్రీకాంత్, భాస్కర్, శ్రీనివాస్, విద్యార్థులు అభినందించారు.

# లలితా పంచరత్న పంచాంగం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం, వివిధ విశ్వబ్రాహ్మణ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో పంచాంగ రత్న కట్ట వారు వెంకట మధుసూదన్ సిద్ధాంతి గుణించిన శ్రీ పరాభవ నామ సంవత్సర శ్రీ లలితా పంచరత్న పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. హనుమకొండ టైలర్ స్ట్రీట్ లోని ఒక ప్రైవేట్ వేడుకల హాల్ లో హనుమకొండ జిల్లా అధ్యక్షులు



అలుగోజు కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షులు గంగు ఉపేందర్ శర్మ,శ్రీ భద్రకాళీ దేవాలయం ప్రధాన అర్చకులు శేషగిరి రావు, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా శ్రీ విశ్వకర్మ పరమేశ్వరుని, శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి చిత్రపటాల వద్ద పూజాదికాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పై విశిష్ట అతిధులు మాట్లాడుతూ సకల చరాచర సృష్టి కర్త విశ్వకర్మ పరమేశ్వరుని కాలజ్ఞాన రచయిత,బ్రహ్మ జ్ఞాని పరమేశ్వర స్వరూపులు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులతో శ్రీ పరాభవ నామ సంవత్సరంలో సమస్త మానవాళికి,విశ్వబ్రాహ్మణులందరికీ శుభం జరుగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతీయులైన కౌన్సిలర్లు బెజ్జంకి పుర్ణాచారి,గుంటోజు పావని,శ్రీరామోజు రోజారాణి,సర్పంచ్ రాగి సంగీతలను ఘనంగా సన్మానించారు.విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ అర్చక పౌరోహితులు తుమ్మేనేపల్లి రవీంద్రా చార్యులు,ఇటికెల సనాతనాచార్యులు,చొల్లేటి సురేషాచార్యులు ద్వాదశ రాశుల వారికి ఆదాయ, వ్యయాల ఫలాలు క్లుప్తంగా వివరించారు. అనంతరం గడచిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతి మహిళలను సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. చివరగా రాష్ట్ర సంఘం కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ రాష్ట్ర,జిల్లా సంఘాల నాయకులను కండువాలతో సత్కరించారు. హాజరైన వారికి పంచాంగాలు, భక్ష్యాలు, ఉగాది పచ్చడ అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పెండోట సురేష్ కుమార్,శ్రీరామోజు నాగరాజారావు,వీణవంక సదానందం,పెండోట చక్రపాణి,వైద్యులు పొలాస రమేష్, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,బొజ్జ రవీందర్ శ్రీరామోజు నాగ సోమేశ్వరాచారి,కట్టా ఈశ్వర ప్రసాద్,న్యాయవాది కొక్కొండ రమేష్, గజ్జెల వీరన్న,సిద్దోజు వీరన్న,మహారాజ భరత్, రుద్రోజు భవాని,వంగల కల్పన, కర్ణకంటి భారతి,మడుపు సత్యం, పానుగంటి శ్రీధర్, కొత్తగట్టు బ్రహ్మాచారి, కటుకోజ్వల సత్యనారాయణ,కత్రోజు లింగాచారి,తాటికొండ మల్లేశం,బొల్లోజు బ్రహ్మం,బొజ్జ వెంకన్న,కొక్కొండ రాధాకృష్ణ, అకినెపెల్లి సతీష్,విద్యా, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల ఫోరం ఎన్నిక..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**నర్సింహులపేట మండల సర్పంచుల ఫోరం అధ్యక్ష ఎన్నికను సర్పంచుల సమక్షంలో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా నర్సింహపురం బంజర సర్పంచ్ గుగులోతు బాబురావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు సర్పంచుల ఫోరం అధ్యక్షున్ని ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ ప్రకటించారు.కాగా మండలంలో మొత్తం 17 మంది కాంగ్రెస్ అధికార పార్టీ సర్పంచులు ఉండగా 9 మంది సర్పంచులు మాత్రమే ఎన్నికకు హాజరు అయ్యారు.ఈ ఎన్నిక పట్ల కొంత మంది సర్పంచులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.పార్టీని నమ్ముకుని కొన్ని ఏళ్ల నుంచి సేవ చేస్తున్న సీనియర్లను కాదని సర్పంచుల ఫోరం అధ్యక్ష ఎన్నిక చేయడం సరికాదని అసహనం వ్యక్తం చేస్తూ కొంత మంది సర్పంచులు సుముకంగా లేకపోవడం చర్చనీయంశంగా మారింది.కార్యక్రమంలో సర్పంచులు పెదమాముల యాకయ్య,రాజేందర్,పుప్పాల రవీందర్,సేవ్య, లచ్చు, డిసిసి కార్యదర్శి బొబ్బ సామిరెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రునాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,సోషల్‌మీడియా కన్వీనర్ చిర్ర సతీష్,ఉప సర్పంచ్ కాస యాకయ్య,లీడర్లు హరిలాల్,అలువాల శ్రీను,గడ్డి వెంకట్ రెడ్డి,చల్ల మదు,వెంకన్న పాల్గొన్నారు.

## ఇందిరా పార్కు వద్ద అసెంబ్లీ ముట్టడి

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**హైదరాబాద్‌లో గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం ఆధ్వర్యంలో తల పెట్టిన ధర్నాను విజయవంతం చేయాలనీ ఆ సంఘం మండల అధ్యక్షుడు భారీ రమేష్ చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరుగనున్న అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు.మండలంలోని ప్రతి ఒక్క యాదవ బిడ్డ హాజరు కావాలని ,గొర్రెల మేకల పెంపకందారుల సంక్షేమానికి బడ్జెట్‌లో పది కోట్ల రూపాయల కేటాయించాలని డిమాండ్ మేరకు ఈ ముట్టడి చేయనున్నట్లు తెలిపారు.

## కస్తూర్బా గాంధీ విద్యాలయంలో హెల్త్ క్యాంప్..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పని చేస్తున్న సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు డాక్టర్ చందు తెనిపారు.సోమవారం విద్యాలయంలోని హస్టల్ సిబ్బంది ప్రతి ఒక్కరికి బీపి,హెచ్‌ఐవి,బ్లడ్ పర్సంటేజ్ టెస్టు నిర్వహించారు.టెస్టులో సిబ్బందికి నార్మల్ రిపోర్టు వచ్చినట్లు చెప్పారు.పరిసరాల పరిశుభ్రత తప్పకుండా పాటించాలని వంట చేసే సమయంలో తగు జగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుజాత,ఎంఎల్‌హెచ్‌పి అన్వేష్,హెల్త్ ఏఎన్‌ఎం ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## గ్రామపంచాయతి సిబ్బందికి ఉచిత వైద్యశిబిరం

### మరిపెడ పిహెచ్‌సి ఆధ్వర్యంలో ఏర్పాటు



**ప్రజాపక్షం/మరిపెడ:**మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యలయంలో సోమవారం ప్రజా పలనప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయితీ సిబ్బాందికీ మరిపెడ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రవి అద్వర్యంలో ఉచిత వైద్యా శిభిరం నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతు,గ్రామలలో పరిశుధ్యవిదులు నిర్వహిస్తు నిరంతరం ప్రజ సేవ చేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బాంది ఆరోగ్యన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఈ శిభిరం ఏర్పాటుచేయడం జరిగిందనీ అన్నారు.రక్తపోటు,మధుమేహం వంటి పరీక్షలు నిర్వాహించి,అవసరం అయిన వారికి మందులు ఉచితంగా అందిచారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత,హెల్త్ సుపర్ వైజర్ మంగమ్మ,ఆచార్యులు,వెంకన్న,పల్లేదవఖాన సిబ్బాంది అఖిల సరిత,ఝాన్సి,ఉపేంద్ర,ఎల్‌టి అనిత,ఏఎన్‌ఎంలు చంద్రకళ ,సరళ,స్వప్న,ప్రవీణ్,కార్మికులు,సిబ్బాంది,తదితరులు పాల్గొన్నారు.